ఆనందభైరవి రాగము 20 - వ మేళకర్త జన్యము చాపుతాళము

ప. హిమాచల తనయబ్రోచుట కి
ది మంచిమయము రావే యంబ ॥హి

అ. కుమారజనని సమానమెవరిల
నుమానవతి శ్రీ బృహన్నాయకి ॥హి

చ. సరోజముఖి బిరాన నీవు
వరాలోసగుమని నిన్ను వేడితి
పురారి హరి సురేంద్రనుత
పురాణి పరాన్ముఖమేలనే తల్లి ॥హి

చ॥ ఉమా హంసగమా తాను
సమా బ్రోవ దిక్కెవరు నిక్కముగ
ను మాకిపు డభిమానము భా
రమా చలమా వినుమా దయతోను ॥హి

చ॥ సదానత వరదాయకి ని
జదాసుడను శ్యామకృష్ణ సోదరి
గదా మొఱవినవా దురిత
విదారిణి శ్రీ బృహన్నాయకి ॥హి